క్లుప్తంగా

బోనస్ డబ్బులు చెల్లించాలి

తుంగతుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తామని చెప్పి రెండు నెలలైనా నేటికీ చెల్లించలేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండు నెలలు దాటినా 80శాతం మంది రైతులకు నేటికీ బోనస్ డబ్బులు చెల్లించలేదన్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం చెప్పే బుటకపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, నాగమల్లు, గోపగాని వెంకన్న, శ్రీనివాస్, రవికుమార్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చివ్వెంల : కుడకుడ గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నందున సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ మల్లయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. కుడకుడలోని వినాయక నగర్, స్నేహనగర్, ఎస్సీ కాలనీ, జీఎంఆర్, పీఎస్ఆర్‌లతోపాటు, ఐలాపురం, కోమటికుంట, గాయంవారిగూడెం గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

సెంట్రల్ లైట్ల మరమ్మతు చేయించాలి

అర్వపల్లి : అర్వపల్లిలో సూర్యాపేట–జనగామ 365 హైవేపై పోలీస్‌స్టేషన్‌రోడ్డు, ఎంపీడీఓ కార్యాలయ రూట్లలో కొంతకాలంగా సెంట్రల్ లైట్లు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పూలే, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏడాది నుంచి ఈ రెండు రూట్లలో సెంట్రల్‌లైట్లు కొన్ని పనిచేయక అంధకారంగా మారుతుందని చెప్పారు. ఈ విషయమై సంబంధిత హైవే డీఈకి పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని తెలిపారు. లైట్లు వెలగక రాత్రి పూట చీకటితో ప్రమాదాలు పెరుగుతున్నాయని చెప్పారు. ఇప్పటికైనా సెంట్రల్‌లైట్లకు మరమ్మతు చేయించి పునరుద్ధరించాలని కోరారు.

బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా సుమతి



హైదరాబాద్‌లో నియామకపత్రం అందుకుంటున్న పచ్చిపాల సుమతి

మద్దిరాల : మండల పరిధిలోని చందుపట్ల గ్రామానికి చెందిన పచ్చిపాల సుమతివెంకన్న తుంగతుర్తి మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో బ్లాక్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వేములకొండ పద్మ, జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగాడ అనురాధ సమక్షంలో నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మరోసారి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

పెన్‌పహాడ్ : నకిలీ వరి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జునరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని న్యూ బంజారాహిల్స్ తండాలో నకిలీ వరి విత్తనాల మూలంగా నష్టపోయిన వరిపంటను రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో నకిలీ వరి విత్తనాలు సప్లయ్ చేయడం మూలంగా వేలాది ఎకరాల్లో వరి పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. తక్షణమే అధికారులు పంట పొలాలను సందర్శించి, నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు రూ. 30వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మేదర మెట్ల వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకుడు కొప్పుల రజిత, సీపీఎం మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు, రైతులు ధరావత్ అంజినాయక్ పాల్గొన్నారు.



న్యూబంజారాహిల్స్ తండాలో వరి పంటను పరిశీలిస్తున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

ముళ్లపొదలతో ముప్పు



దుబ్బతండా రహదారిలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు, రోడ్డుకు ఇరువైపులా కమ్ముకున్న చెట్లు

- రహదారులపై మూలమలుపుల వద్ద చోటుచేసుకుంటున్న ప్రమాదాలు
- కంపచెట్లను తొలగించాలని వాహనదారుల డిమాండ్

పెన్‌పహాడ్ : దట్టంగా అల్లుకున్న ముళ్లపొదలతో పెనుముప్పు పొంచిఉంది. మండలంలోని అనాజీపురం, పొట్లపహాడ్, చీదెళ్ల, తంగెళ్లగూడెం, గాజులమల్కాపురం, మహ్మదాపురం, ధర్మాపురం, దుబ్బతండా గ్రామాలకు వెళ్లే బీటీ రహదారులకు ఇరువైపులా ముళ్లపొదలు దట్టంగా అల్లుకొని ప్రమాదకరంగా ఉన్నాయి. ముళ్లపొదలతోపాటు మలుపులు ఉండడంతో ఎప్పుడు ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు, ప్రయాణికులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్లపై ఇప్పటికే మూలమలుపుల వద్ద ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగి అనేకమంది గాయాలపాలయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే ముళ్ల పొదలను తొలగించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



అనాజీపురం రహదారి మూలమలుపు వద్ద అల్లుకున్న ముళ్లపొదలు

ప్రమాదాలను నివారించాలి

గ్రామం నుంచి మండల కేంద్రానికి వెళ్లే రహదారిలో మలుపుల వద్ద ముళ్లపొదలు అల్లుకుపోయి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. దీంతో వాహనాలు ఢీకొన్న సంఘటనల్లో చాలా మందికి గాయాలయ్యాయి. రహదారి వెంబడి ఉన్న ముళ్లపొదలను తొలగించి ప్రమాదాలను నివారించాలి.

– నర్సయ్య, అనాజీపురం

కంపచెట్లను తొలగిస్తాం



మండలంలోని పలు గ్రామాల్లోని రహదారుల వెంట, మూలమలుపుల వద్ద ఉన్న ముళ్ల పొదలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. వాహనదారులు, ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చూస్తాం.

– శ్రీకాంత్‌రెడ్డి, పీఆర్ ఏఈ

బ్రహ్మోత్సవాలకు రూ.2.50లక్షల విరాళం



ఆలయ ఛైర్మన్ వెంకట్‌రెడ్డికి చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు అభిషేక్‌రెడ్డి

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి ఆదివారం రూ. 2లక్షల విరాళాన్ని అందజేశారు. ఆలయంలో దేవస్థాన ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డికి చెక్కును అందజేశారు. అలాగే కోడూరుకు చెందిన మారోజు బ్రహ్మచారి ఆలయానికి రూ. 50వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, బైరబోయిన మహరాజు, సైదులు, దాసరి సోమయ్య, నిద్ర సంపత్‌నాయుడు, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, ఆనంద్‌దీక్షిత్, నాయకులు కోమటి సోమయ్య, కొప్పోజు వెంకన్న, బైరబోయిన నగేష్, సైదుల కిరణ్, నిమ్మల నిరంజన్, ధర్మకర్తలు దండ వెంకట్‌రెడ్డి, నిమ్మల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీపీఈటీఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నాగారం : నాగారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ (టీపీఈటీఎఫ్) 2025 నూతన క్యాలెండర్లను ఆదివారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీఈటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్.జానీపాష మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులకు ప్రమాద బీమా, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీఈటీఎఫ్ నాయకులు సీహెచ్ వెంకన్న, ఎస్.మధార్, కుమార్, ఎల్లాగౌడ్, శ్రీను, యాదగిరి, అశోక్, బాబు, సమ్మయ్య పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు.. నిరుపయోగంగా భవనం



నిరుపయోగంగా ఉన్న గోపాలమిత్ర భవనం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో గోపాలమిత్ర భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఏడేళ్ల కిందట రూ. 7లక్షల వ్యయంతో గోపాలమిత్ర భవనాన్ని స్థానిక హనుమాన్ దేవాలయం సమీపాన నిర్మించారు. అయితే ఇందులో కొన్ని పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. అలాగే ప్రహరీ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. వీటితోపాటు పశువులకు చికిత్స అందించే స్టాండ్ (ట్రెవీస్) ఏర్పాటు చేయలేదు. దీంతో ఈ భవనం అప్పటి నుంచి నిరుపయోగంగా మారింది. పనులు పూర్తి చేయించి వినియోగంలోకి తేవాలని రైతులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మద్దిరాల : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో 1992–93 టెన్త్ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమేశనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులకు జ్ఞాపికలను అందించి శాలువాలతో సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, పుల్లయ్య, సోమయ్య, రత్నయ్య, కృష్ణారెడ్డి, భద్రరెడ్డి, పూర్వ విద్యార్థులు శ్రీను, వెంకన్న, అంజయ్య, అంబాదాస్, శ్రీదేవి, ఉమారాణి, పద్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

మద్దిరాల : మద్దిరాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర డైరీ, క్యాలెండర్‌లను ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ఏ రజాక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియచేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాతూరి లింగారెడ్డి, జిలకర చంద్రమౌళి, కోడి శ్రీను, వడ్డాణం మధుసూదన్, రేసు వెంకన్న, మారెల్లి యాకయ్య, శిరంశెట్టి వెంకన్న, బద్దం అమృతారెడ్డి, బుసాని ఉమామహేశ్వర్, సూరినేని తిర్మల్‌రావు, సురారపు రాజు, కొలగాని వెంకన్న, సైదులు, రాంపాక నాగరాజు, భూతం మల్లయ్య, భద్రారెడ్డి, రాంపాక మురళి తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు తరలిరావాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డేవిడ్ కుమార్

ఆత్మకూరు (ఎస్) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో చలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చడం కన్నా.. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను నెరవేర్చడమే పనిగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని విమర్శించారు. హామీల అమలుకై ఈ నెల 20వ తేదీన జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి మధు, కొండేటి సంజీవరెడ్డి, దండు ప్రవీణ్, దామెర శ్రీను, ఉదయ, వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులు తారుమారు

- పల్లెల్లో బీటీ రోడ్లపై కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్ల పరుగులు
- ధ్వంసమవుతున్న దారులు.. పట్టించుకోని అధికారులు



చివ్వెంల మండల కేంద్రంలో కేజ్ వీల్స్‌తో రహదారిపై వెళ్తున్న ట్రాక్టర్

చివ్వెంల : గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, ట్రాక్టర్ల యజమానులు వ్యవసాయ సీజన్లలో కేజ్‌వీల్స్‌తో రోడ్లపై రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో పలు గ్రామాల్లోని రహదారులు ధ్వంసం అవుతున్నాయి. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన రోడ్లు కొద్ది రోజులకే గుంతలు పడుతున్నాయి. అయినా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కరువు..

సీజన్ల వారీగా వ్యవసాయ పనులు చేపట్టే సమయంలో క్షేత్రస్థాయి అధికారుల పర్యవేక్షణ ఉండటం లేదు. దీంతో కేజ్‌వీల్స్‌తో రోడ్లపై యథేచ్ఛగా రాకపోకలు సాగుతున్నాయి. ముఖ్యంగా చివ్వెంల మండల కేంద్రంతోపాటు మండలంలోని వాల్యతండా, వట్టిఖమ్మంపహాడ్, పాండ్యానాయక్‌తండా, తిమ్మాపురం, మోదిన్‌పురం, భీమ్లాతండా, రోళ్లబండ తండా, ఎంజీ నగర్ తండా గ్రామాల రహదారులు ధ్వంసం అవుతున్నాయి.

అవగాహనతోనే అదుపు..

గ్రామీణ ప్రాంతాల్లోని బీటీ రోడ్లను కాపాడేందుకు రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టాలి. రైతులతోపాటు ట్రాక్టర్ల యజమానులతో గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలి. కేజ్ వీల్స్ చక్రాలతో ఎవరైనా రోడ్లపైకి వచ్చినా, రాకపోకలు సాగించినా బాధ్యులకు జరిమానా విధించడంతోపాటు, వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించాలి.

మృతుల కుటుంబాలకు పరామర్శ, ఆర్థికసాయం



అర్వపల్లి : బొల్లంపల్లిలో రామచంద్రయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



తిరుమలగిరి : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

అర్వపల్లి : మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఖమ్మంపాటి రామచంద్రు, అదే గ్రామానికి చెందిన కేసాని అనసూయ, లోయపల్లికి చెందిన చేడె చిన్నజానయ్య, ఆరె పూలమ్మ, చెంచల అనురాధలు ఇటీవల మృతి చెందారు. దీంతో ఆయా కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించి రూ. 5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి, జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, వేల్పుల రమేష్, నిద్ర సంపత్‌నాయుడు, బైరబోయిన మహరాజు, సైదులు, రామలింగయ్య, కేసాని రాహుల్, సంగు జానయ్య, చెంచల శ్రీనివాస్, రెడ్యా నాయక్, సురేందర్, కేసాని రామనర్సయ్య, నగేష్, కోమటి సోమయ్య, సాయిని యాగానందం, కనుకు శ్రీనివాస్, ఆకిటి వినయ్ తదితరులు పాల్గొన్నారు. బొల్లంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఖమ్మంపాటి రామచంద్రయ్య, లోయపల్లిలో సీనియర్ నాయకురాలు ఆరె పులమ్మ కుటుంబాలను ఆదివారం డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి పరామర్శించి ఆయా కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, సతీష్‌రెడ్డి, కేసగాని మహేశ్వర్, వెంకటేశ్, మురళి, రాజారాములు, చిరంజీవి, సురేందర్, జహంగీర్, కార్తిక్, రాజు, సైదులు, ఆల్దాసు లింగయ్య, అంజయ్య, వీరభద్రం, వెంకన్న, రాంరెడ్డి, లింగారెడ్డి, కుశలవరెడ్డి, రాము, సోమిరెడ్డి తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఝెల్లంల నాగరాజు తండ్రి ఝెల్లంల రాములు, కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బానోతు సుఖ్యా ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను ఆదివారం తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జెమ్మిలాల్, మాజీ సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహనరావు, వాసిరెడ్డి గోపాల్‌రెడ్డి, సుంకరి జనార్దన్, పేరాల వీరేష్, సుధాకర్, దాచేపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోలెపాక రామచంద్రు తండ్రి పోలెపాక భిక్షం ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సుంకరి జనార్దన్, గుండగాని మహేందర్, ఎల్సోజు నరేష్, దాసరి శ్రీను, సంకినేని రమేష్‌రావు, కలకొట్ల మల్లేష్, నాగరాజు, అమరేందర్, దాసరి మల్లేష్, మధు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన కన్మంతరెడ్డి రఘోత్తమ్‌రెడ్డి, కొండమీది గుర్వమ్మలు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆదివారం మృతదేహాలను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పరెడ్డి సీతారాంరెడ్డి, జూలకంటి వెంకట్‌రెడ్డి, వరికల్లు శ్రీనివాస్, ఎడ్ల వెంకట్‌రెడ్డి, రణబోతు శ్రీనివాస్‌రెడ్డి, మద్ది అంజిబాబుగౌడ్, బట్టిపల్లి అంజయ్య, గొట్టిపర్తి గోపయ్య, చింత రాంబాబు, దొంతగాని రాంబాబు, దేశగాని రాజీవ్‌గాంధీ, జాల సైదులు, జెక్కి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొరివి భిక్షం, మేడిపల్లి రాములు మృతి చెందడంతో మృతుల కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. భిక్షం మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. మేడిపల్లి రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఉప్పుల పాపయ్య, బంటు బద్రి, జటంగి గణేష్, మద్ది లింగయ్య, వీరబోయిన రాంమల్లు, కొరివి గంగయ్య, యలమంచి, దేశపంగు మురళి, కారింగుల యాకసాయిలు తదితరులు ఉన్నారు.

నాగారం : నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ చిత్తలూరి రమేష్ తండ్రి చిత్తలూరి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ ఆదివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్దన్, బుక్క శ్రీను, వడ్లకొండ వెంకన్న, వడ్లకొండ వేణు, జక్కి లింగయ్య, బండగొర్ల కుమారస్వామి, కట్ల సోమయ్య, జానీ, సలీం, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా విజయవంతం చేయాలి

నూతనకల్ : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా సంఘాల మహాధర్నాకు రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సామ వెంకట్‌రెడ్డి, తొట్ల లింగయ్య, బొజ్జ శ్రీను పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నడిగూడెం : మండల కేంద్రంలో ఆదివారం మాల మహానాడు సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కొమ్ము రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దాసరి నరేష్, ఉపాధ్యక్షుడిగా కామళ్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా బూరుగడ్డ థామస్, సహాయ కార్యదర్శిగా కళాతిపిరి గురుస్వామి, కోశాధికారిగా కొమ్ము మహేష్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలుగా నోసిన లావణ్య ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో నాయకులు గుజ్జ అంజి, పసుపులేటి మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

కోదాడరూరల్ : పేదల ఆరోగ్యం కోసం గ్రామంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. ఆదివారం కాపుగల్లు గ్రామంలో ముత్తవరపు లక్ష్మమ్మ–సుబ్బారావుల జ్ఞాపకార్థం పాండురంగారావు మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం శిబిరాన్ని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, టీపీసీసీ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, సామినేని ప్రమీల, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శ్యాం తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అన్నదానం

మునగాల: ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో ఆదివారం కోదాడ పట్టణంలోని ఈవీఆర్ డిగ్రీ కళాశాల 1999–2002 బ్యాచ్ విద్యార్థులు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. ఇటీవల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన వారు నాటి నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

అర్వపల్లి ఆలయంలో అధ్యయనోత్సవాలు



స్వామి, అమ్మవార్ల ఊరేగింపులో పాల్గొన్న అర్చకులు, భక్తులు



అధ్యయనోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి అధ్యయనోత్సవాలు ప్రారంభమయ్యాయి. భూసమేత యోగానంద లక్ష్మీనర్సింహస్వామి విగ్రహాలను దేవరాజ వాహనంలో, ఆళ్వార్లను పల్లకిలో ఉంచి ఊరేగించారు. అనంతరం తొళ్లక్కం జరిపారు. అధ్యయన మండపంలో అధ్యయనోత్సవాలను నిర్వహించారు. ఆది వారం స్వామి, ఆళ్వార్లను ఆలయం చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణలు చేశారు. అలాగే ద్రవిడ వేదపఠనం జరిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, ధర్మకర్తలు రాగి అనిల్, వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బైరబోయిన మహ రాజు, సైదులు, రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, దాసరి సోమయ్య, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, యోగానందదీక్షితులు, జియర్ వెంకటనర్సింహాచార్యులు, భరతాచార్యులు, వెంకటవేణునాథాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో వైభవంగా ప్రత్యేక పూజలు



సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఉషా పద్మిని ఛాయసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌరహోమాన్ని నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాద సత్రంలో ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకుడు జనార్దన్‌స్వామి, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్‌రావు, ఇంద్రారెడ్డి, అర్చకులు భీంపాండే, శ్రీరాంపాండే, అంకిత్‌పాండే, భక్తులు పాల్గొన్నారు.